వైకుంఠ ఏకాదశి పర్వదినం..
పరమాత్ముడి మయం

- టిటిడి శ్రీవారి దేవాలయానికి పోటెత్తిన వేలాది మంది భక్తులు
- తెల్లవారు జామున 2 గంటల నుంచే భక్తులకు దర్శనం ప్రారంభం

క్యూలైన్‌లో భక్తులు

సైఫాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: ధనుర్మాసంలో అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని లిబర్టి వద్దగల టిటిడి శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంకు భక్తులు పెద్దఎత్తున పోటెత్తారు. సోమవారం తెల్లవారు ఝామున 2 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు వేలాది మంది భక్తులు ఉత్తర ద్వారా నుంచి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి దర్శనం చేసుకున్నారు. తెల్లవారు ఝాము నుంచి మధ్యాహ్నం వరకు, సాయంత్రం నుంచి రాత్రి వరకు భక్తులతో దేవాలయం కిటకిటలాడింది. భక్తులకు ఏలాంటి అసౌక్యారాలు కలగకుండా ఉండేందుకు దేవాలయం సిబ్బంది ముందు జాగ్రత్త చర్యగా రెండు లైన్‌లు లిబర్టీ చౌరస్తా నుంచి గుడి వరకు ఏర్పాటు చేశారు. క్యూలైన్‌లలో పాల్గొన్న భక్తులు గోవింద నామాలతో పెద్దఎత్తున నినాదాలు చేశారు. భక్తులు శ్రీవారిని దర్శించి తరించిపోయారు. భక్తులకు ఆలయం పూజారులు తీర్థప్రసాదాల వితరణ గావించారు. వైకుంఠ ఏకదశి ని పురస్కరించుకుని సిబ్బంది దేవాలయానికి రంగులు వేశారు. పూలమాలలతో దేవాలయాన్ని అందంగా అలంకరించారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు భక్తులకు అరటిపండ్లు పంపిణి చేశాయి. పోలీసులు భారీగా బందోబస్తు నిర్వహించారు. కాగా హైకోర్టు జడ్జిలు శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఎఇఒ జగన్‌మోహనాచారి, కృష్ణయ్య, ఉద్యోగులు, వాలంటీర్లు భక్తులకు సేవలు అందించారు.

రంగనాథస్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి

జియాగూడ, జనవరి 2 ప్రభాతవార్త: వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) ఉత్సవాలను పురస్కరించుకుని జియాగూడలోని చారిత్రాత్మకమైన శ్రీరంగనాథస్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలను సోమవారం తెల్లవారు జామున ప్రారంభించారు. ముక్కోటి ఏకాదశి రోజున వైకుంఠ ద్వారా దర్శనంకు తెలంగాణ రాష్ట్రంనుంచే కాకుండా నగరంలోని వివిధ ప్రాంతాలనుంచి భక్తులు తరలిరావడం కనిపించింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఆలయ గర్భగుడిలో భారీ ఎత్తున్న భక్తులు కళ్లు జిగేల్‌మనే అలంకరణ చేశారు. ఆలయంలో రకరకాల పూవ్వులతోపాటు మిఠాయిలను అత్యంతసుందరంగా అలంకరించారు. ఆలయం ప్రాంగణం నుంచి మొదలుకుని పురానాపూల్ వరకు రోడ్డు ఇరువైపుల్లా డిజిటల్ విద్యుత్ అలంకరణతో ఈ ప్రాంగణం రంగురంగుల విభిన్న ఆకారాల్లో ధగధగ మెరుస్తుంది. ఆలయ గర్భగుడిలో భక్తులు అడుగు పెట్టగానే సాక్షాత్తు వైకుంఠంను తలపించే విధంగా ఆలయ గర్భగుడిని విభిన్న ఆలంకరణతో పూవ్వులతో ముస్తాబు చేశారు. వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను కనువినీ ఎరుగని రీతిలో తీర్చిదిద్దారు. వందలాది భక్తులకు తరలివచ్చారు. విఠలేశ్వర మందిరంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను నిర్వహించారు.

పలువురు ప్రముఖులు పూజలు.. జియాగూడ రంగనాథ స్వామి దేవాలయంలో తెలంగాణ పశు సంవర్ధకశాఖ తలసాని శ్రీనివాస్‌యాదవ్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. బిఆర్ఎస్ నాయకులు ఆర్వీమహేందర్ కుమార్, గడ్డం శ్రీనివాస్‌యాదవ్ యాదగిరిలతోపాటు వివిధ ప్రముఖులు విచ్చేసి ప్రత్యేక పూజలను చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ప్రముఖులను శాలువ కప్పి సన్మానించారు. రంగనాథస్వామి దేవస్థాన పాండర్‌ట్రస్టీ శృంగారం తిరువెంగళాచార్యులు, రాజ గోపాలచార్యులు మూలవిరాట్‌కు అభిషేకము, వస్త్రాలంకరణ, 4గంటలకు తోమాలసేవ, అర్చన, సేవా కాలము, బాలభోగ నివేదము, మంగళశాసనము, తీర్థప్రసాదము, ఉదయం 5గంటలకు వైకుంఠ ద్వారా దర్శనము, గరుడవాహనసేవ తదితర పూజాధికాలను చేశారు. ఎలాంటి భక్తులకు అసౌకర్యం కలుగుకుండా గోషామహాల్ ఎసిపి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును నిర్వహించారు. కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో అదనపు పోలీసు బలగాలతో బందో బస్తును నిర్వహించారు. జలమండలి ఆధ్వర్యంలో భక్తులకు మంచినీటి ప్యాకెట్లు అందచేశారు. జలమండలి మేనేజర్ రమేష్ పర్యవేక్షించారు.

జియాగూడలోని శ్రీరంగనాథస్వామి ఆలయానికి పట్టువస్త్రాలు తీసుకువస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ దంపతులు

అదుపుతో పొదుపు

- కాస్త ఆలోచిస్తేనే ఈ ఏడాదిలో ఆర్థిక విజయం
- ప్రణాళిక బద్ధంగా ఫ్యామిలీ బడ్జెట్
- అనవసరాలకు దూరంగా ఉంటేనే మంచిది

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త : ఈ ఏడాది ప్రణాళిక...ఏ రంగంలోనైనా ముందకు వెళ్ళేందుకు కావల్సిన ముఖ్యమైన అంశం..ప్రణాళిక లేకుండా ఏ పనిని చేపట్టిన ఆర్థికంగా విజయం సాధించడం కష్టతరమే.. ప్రస్తుత పరిస్థితులలో మరింత ఆలోచించాల్సిన అవసరం ఉంది. గత ఏడాదిలో కరోనా మహామ్మారితో అన్ని రంగాలు ఆర్థికంగా అస్థవ్యస్థమ య్యాయి. పైగా పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసరాల ధరలతో ప్రతి ఒక్కరు ఆర్థికంగా దెబ్బతిన్న తరుణం. అయితే ఈ ఏడాదిలో ఖర్చులను అదుపు చేసుకొని పొదుపు బాటలో పయనించాలి.. లేదంటే భవిష్యత్తు అంధకారమే అని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. తమ ఆదాయాలకు అనుగుణంగా ఫ్యామిలీ బడ్జెట్‌ను రూపొందించుకోవాలి. బార్యభర్తలు ఇరువురు కుటుంబబడ్జెట్‌లో పాత్రధారులుగా ఉండాలి. ప్రతి నెల ఆదాయం, ఖర్చులను బేరీజు వేసుకుంటూ రూపకల్పన చేసుకోవాలి. ఆదాయం కంటే ఖర్చులు అధికమయైన పక్షంలో నెలనెల మారే నిత్యావసరాల ఖర్చులతో పాటు కచ్చితమనుకున్న చోట కొంత పొదుపుగా వ్యవహరించాలి. వీలైనంత వరకు అధికంగా కాకుండా అవరమయ్యేంత సరకులే కొనుగోలు చేయడం మంచిది. అనుకొని పరిస్థితుల్లో ఆదాయం తగ్గిన, ఆర్థిక ఇబ్బందులు ఎదురైన సందర్భాల్లో కుటుంబసభ్యులందరూ ఇంటి పెద్దకు అండగా నిలవాలి. తమ వంతు సహకారం అందిస్తూ ఒడిదొడుకుల నుండి బయటపడేందుకు తోడ్పాటునందిస్తూ మేము ఉన్నాం అనే ధైర్యం కల్పించాలి. దుబార ఖర్చుల జోలికిపోకుండా నియంత్రణ పాటించాలి. చిన్నారుల నుండి వృద్ధులకు వరకు ప్రతి ఒక్కరు తమ మద్దతు ఇస్తే అంత త్వరగా కుటుంబం కోలుకుంటుంది. దీంతో వారి మధ్య బంధాలు బలపడతాయి. మనం పొదపు చేసే ప్రతి పైసా మరింత పెరిగే విధంగా ప్రణాళిక రూపొందించు కోవాలి. పెట్టుబడికి సరైనా మార్గాలను ఎంచుకున్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయి. ప్రధానంగా మన పెట్టుబడులు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా ఉండాలే తప్ప నష్టం కలిగించేలా ఉండకూడదు. పెట్టుబడుల సమయంలో బార్యభర్తలు ఇరువురు ఒకటికి రెండు సార్లు ఆలోచించడం, అనుభవజ్ఞుల సూచనలు పాటించి పూర్తి వివరాలు తెలుసుకున్న తరువాతే ముందుకు వెళ్ళాలి. లేదంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే.

ప్రస్తుతం పాటించాల్సిన అంశాలు.. ప్రస్తుతం పెరుగుతున్న ఖర్చుల నుండి బయటపడేందుకు సమయం తీసుకొని.. తగిన ముందు చూపు అవసరం. అయితే చిన్న చిన్న సూత్రాలను పాటిస్తే త్వరగా బయటపడవచ్చని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా అనవసరమైన కొనుగోళ్ళకు వెళ్లకూడదు. విహారయాత్రల పేరుతో సుదూర ప్రాంతాలకు వెళ్ళడం వలన ఖర్చులు అధికమవడంతో పాటు ఆరోగ్యపరంగాను మంచికాదు అటువంటివి వాయిదా వేసుకోవాలి. మన నివాస ప్రాంతాలకు సమీపంలో ఉన్న చూడదగ్గ ప్రదేశాలకు వెళ్ళిరావడం మేలు. చాలవరకు వారంతపు సమయంలో కుటుంబ సభ్యులతో బయటకు వెళ్ళి గడపడంతో పాటు రెస్టారెంట్లు వెళ్తుంటారు. అటువంటి ఆలోచనలు లేకుండా మన ఇంట్లోనే మంచి వాతావరణం ఏర్పాటు చేసుకొని వివిధ వంటకాలను స్వయంగా తయారు చేసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యంతో పాటు డబ్బు పొదుపు చేసుకోవచ్చు. ఏదైన వస్తువు కొనుగోలు చేయాలని అనుకుంటే కొద్ది రోజులు ఆగండి. సదరు వస్తువు ప్రస్తుత పరిస్థితుల్లో తప్పకుండా అవసరమా లేదా అని ఆలోచించుకోవాలి. తప్పనిసరి అనిపిస్తేనే కొనుగోలు చేయాలి. ప్రతి కుటుంబం తమ నెల ఆదాయంలో 35శాతం మించి ఖర్చు చేయకుండా చూసుకోవాలి. రవాణ ఖర్చులను అదుపు చేసుకోవాలి. మీకు కారు ఉంటే కుటుంబసభ్యులందరూ అందరూ వెళ్ళాల్సి వచ్చినప్పుడే అందులో ప్రయాణించాలి మిగతా సమయంలో బైక్‌ను వినియోగించుకోవడం ద్వారా ఖర్చును తగ్గించుకోవచ్చు. వీలైనంత వరకు సాధరణంగా జీవించేలా ప్రణాళికలు ఉండాలి. తద్వారా ఆర్థికంగా బలోపేతం అవచ్చు. ఎవరినో చూసి గొప్పలకు పోయి అప్పుల పాలు కావద్దు. కుటుంబాలను ఆగం చేసుకోవద్దు.

గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో పోటీపరీక్షల అభ్యర్థులకు అవగాహన సదస్సులు

తెలంగాణ పౌరగ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్

చిక్కడపల్లి, జనవరి 2 ప్రభాతవార్త: రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గ్రంథాలయ శాఖ తరఫున పోటీపరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు పరీక్షలకు సంబంధించి విధివిధానాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ పౌరగ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ అన్నారు. సోమవారం అశోక్‌నగర్‌లోని నగర కేంద్ర గ్రంథాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఎస్.శ్రీనివాస్‌చారి, సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి, కార్యదర్శి పొట్లూరి పద్మజ, ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ హరిశంకర్ తదితరులు రాష్ట్రగ్రంథాలయపరిషత్ చైర్మన్ అయాచితం శ్రీధర్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా అయాచితం శ్రీధర్ మాట్లాడుతూ బడ్జెట్ పరిమితులకు సంబంధం లేకుండా పరీక్షలకు అవసరమైన పుస్తకాలు మార్కెట్‌లో లభ్యతనుబట్టి అన్ని జిల్లాల్లో ఎక్కడికక్కడ సమకూరుస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం జనవరి నుంచి అన్ని జిల్లాలోన్ల పోటీపరీక్షలు సన్నద్ధమవుతున్న వారికి సివిల్స్ సర్వెంట్స్‌గా విధులు నిర్వహిస్తున్న విజేతలైన ఐఏఎస్, ఐపీఎస్, గ్రూప్-1, గ్రూప్-2 అధికారులు వారిలో చైతన్యం,ఉత్తేజాన్ని కల్పించడంతో పాటు ఏ విధంగా పరీక్షలకు సన్నద్ధం కావాలి, ఉద్యోగ పరీక్షలు ఎలా రాయాలి, ఎలా ప్రిపేర్ కావాలి, ఫెయిల్యూర్స్, విజయాలు వివరించి ఉద్యోగార్థులకు చైతన్యం కలిగించడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఇప్పటి వరకు 25 నోటిఫికేషన్‌లు జారీచేయడం జరిగిందని, ఫలితంగా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో జరిగే అవగాహన సదస్సులు అన్ని జిల్లా గ్రంథాలయ ఆధ్వర్యంలో తమవంతుగా కూడా ఈ సదస్సులో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు అవినాష్‌రావు, జగన్మోహన్‌రెడ్డి, వెంకటేశ్, సుకేశ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త

నుమాయిష్ సందర్శకుల కోసం..
రాత్రి 12 గంటల వరకు మెట్రో సర్వీసులు

ఫిబ్రవరి 15 వరకు ఇలాగే నడిపిస్తామని వెల్లడి

మియాపూర్-ఎల్బీనగర్, నాగోల్-రాయదుర్గం కారిడార్లలో వర్తింపు

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త : నాంపల్లిలో ప్రారంభమైన నుమాయిష్ సందర్శకుల కోసం మెట్రో సర్వీసులను పొడిగించారు. ఇప్పటి వరకు రాత్రి 11 గంటలకు మెట్రో ఆఖరి రైలు బయలుదేరుతుండగా.. దానిని రాత్రి 12గంటల వరకు పొడిగించారు. నుమాయిష్ సందర్శ కులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని మెట్రో రైలు ఎండి ఎన్వీఎస్‌రెడ్డి సూచించారు. నుమాయిష్ పూర్తయ్యే వరకు.. అంటే ఫిబ్రవరి 15 వరకు మెట్రోసేవల పొడిగింపు కొనసాగుతుందని ఆయన వివరించారు. మియాపూర్-ఎల్బీనగర్, నాగోల్-రాయదుర్గం కారిడార్లలో ఈ వెసులుబాటు కల్పించినట్లు అధికారులు తెలిపారు. నుమాయిష్ నడిచినంత కాలం గాంధీభవన్ మెట్రో స్టేషన్‌లో ఉండే ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఇప్పుడున్న 4 టిక్కెట్ కౌంటర్లను 6కు పెంచారు. నూతన సంవత్సరం సందర్భంగా డిసెంబరు 31న రాత్రి 2 గంటల వరకు మెట్రో సర్వీసులను నడిపించినట్లు ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. 4.57లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించారు. జనవరి 1 ఆదివారం కావడంతో మెట్రోలో భారీగానే ప్రయాణించారు. మెట్రోరైళ్లలో మద్యం సేవించ కూడదని, మెట్రో సిబ్బందికి, పోలీసులకు సహకరించాలని ప్రయాణికులకు మెట్రో అధికారులు విజ్ఞప్తి చేశారు.

ఒత్తిడి తట్టుకోలేక విద్యార్థిని ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: ఒత్తిడిని తట్టుకోలేక ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కె.శ్వేత(17) తల్లిదండ్రులతో కలిసి పేట్‌బషీరాబాద్ పరిధి కాసాని గ్రాండ్, దండమూడి ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటూ చైతన్య జూనియర్ కళాశాలలో బైపీసి రెండవ సంవత్సరం చదువుతుంది. అయితే ఈనెల 1న రాత్రి శ్వేత, తల్లి అరుణ ఒకే గదిలో నిద్రించారు. మరుసటి రోజు సోమవారం ఉదయం తల్లి అరుణ నిద్రలేచి చూసేసరికి శ్వేత కనిపించక పోవడంతో చదువుకుంటుందేమోనని తన స్టడీ రూమ్‌లో చూడగా ఫ్యాన్‌కు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించింది. ఆందోళన చెందిన తల్లి అరుణ శ్వేతను కిందకు దించి శ్వాసను గమనించగా మృతిచెందిందని గుర్తించి పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదుచేసింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులకు అరుణ తమ కూతురు ఢిల్లీ ఎయిమ్స్‌లో సాధించాలని లక్ష్యంగా పెట్టుకుందని, ఆ ఒత్తిడిని తట్టుకోలేకే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలపడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

ఉద్యోగమే లక్ష్యంగా..

అధిక ఫీజులు వసూలు చేస్తున్న కోచింగ్ సెంటర్లు.. నిరుద్యోగులకు శిక్షణ పేరుతో భాగ్యనగరంలో పుట్టగొడుగుల్లా కోచింగ్ సెంటర్లు పుట్టుకొస్తున్నాయి. రెసిడెన్షియల్, ఫంక్షన్‌హాల్స్ కూడా శిక్షణా కేంద్రాలుగా మారుస్తున్నారు. ముఖ్యంగా గ్రూప్1,2,సివిల్స్, కానిస్టేబుల్, ఎస్ఐ, కానిస్టేబుల్ ఆర్ఆర్‌బి, బ్యాంకింగ్, డిఎస్సీ తదితరర ఉద్యోగాల కోసం భారీ సంఖ్యలో నగరానికి వస్తున్నారు. ఇదే అదునుగా కోచింగ్ సెంటర్లు డబ్బులు దండుకోవడంపై దృష్టి సారించాయి. ఒక్కో కోచింగ్ సెంటర్ ఒక్కో రకంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఆశోకనగర్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో గ్రూప్1కు 60వేలు వసూలు చేస్తుండగా దిల్‌షుఖ్‌నగర్‌లో 40వేలు వసూలు చేస్తున్నారు. గ్రూప్ 2కోసం అశోక్‌నగర్‌లో 25 వేల వరకు వసూలు చేస్తుండగా ఇతర వాటిల్లో 15-20వేలు వసూలు చేస్తున్నారు. మిగిలిన ప్రాంతాల్లోని సెంటర్లలో కూడా ఫీజుల దందా ఇలానే ఉంది. విద్యాశాఖ నుంచి స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోకుండా శిక్షణ సంస్థల నిర్వాహకులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

- పస్తులుంటూనే.. పుస్తకాలతో కుస్తీ..
- ప్రభుత్వ నోటిఫికేషన్లతో నిరుద్యోగుల్లో ఆశలు
- రాత్రింబవళ్లు శ్రమిస్తున్న యువతీ యువకులు
- కోచింగ్ సెంటర్లు సైతం బిజీబిజీ
- అడ్డుగోలు ఫీజులు వసూలు చేస్తున్న నిర్వాహకులు

హైదరాబాద్, జనవరి 2,ప్రభాతవార్త: వారి లక్ష్యం ప్రభుత్వ ఉద్యోగం.. దానికోసం పల్లె నుంచి పట్నం వచ్చారు. కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారు. రాత్రింభవళ్లు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూనే.. ఊరుకాని ఊరులో సమస్యలు చుట్టుముడుతున్నా లక్ష్య సాధనకోసం పడుతున్నాలు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల ఉద్యోగాలు భర్తీ ప్రకటించడంతో నిరుద్యోగులు శిక్షణ తీసుకుంటూ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. నగరంలో నివాసం, భోజనం, ఆరోగ్యం విషయంలో సమస్యలు ఎదురవుతున్నప్పటికీ లక్ష్యం వైపు అడుగులు వేస్తున్నారు. ఉదయం కోచింగ్ ..మధ్యాహ్నం ప్రిపరేషన్. సాయంత్రం లైబ్రరీ.. రాత్రి మళ్లీ పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా కష్టపడుతున్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి వస్తున్న ఆశావహులతో మహానగరంలో చాలా ప్రాంతాలు కళకళలాడుతున్నాయి. ముఖ్యంగా అశోక్‌నగర్, ఆర్టీసి క్రాస్‌రోడ్, చిక్కడపల్లి, దోమల్‌గూడ, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, కూకట్‌పల్లి, దిల్‌షుఖ్‌నగర్, కొత్తపేట తదితర ప్రాంతాల్లో కోచింగ్ సెంటర్లు అభ్యర్థులతో కిటకిటలాడుతున్నాయి.

ప్రైవేట్ ఉద్యోగాలు వదిలేస్తున్నారు.. అసలు ఉద్యోగం లేనివారిని పక్కనపెడితే.. ప్రైవేట్ ఉద్యోగాలకు సెలవుపెట్టి కొందరు.. ఉద్యోగాలనే వదిలేసి మరికొందరు.. కింది స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల్లోని వారు కూడా ఉన్నత ఉద్యోగాల కోసం ఆరాటపడుతున్నారు. ప్రభుత్వ నోటిఫికేషన్ వచ్చింది.. ఈఅవకాశాన్ని వదులుకోలేం అంటూ కొందరు బుక్స్‌కొనుగోలు చేసి ఇంటిదగ్గర చదువుతుండగా.. మరికొందరు కోచింగ్ సెంటర్లలో జాయిన్ అవుతున్నారు.



గ్రేటర్ పరిధిలో.. గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్,రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో జిహెచ్ఎంపి పరిధిలో స్థానికత కలిగిన నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఊరిస్తున్నాయి. జిహెచ్ఎంపి పరిధిలోని జూనియర్ అసిస్టెంట్ పోస్టు లు 202 ఉన్నాయి. అలాగే వాటర్ బోర్డు 167 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, హెచ్ఎండిఏలో 50 జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్ వచ్చింది. అలాగే వాణిజ్య పన్నులశాఖలో హైదరాబాద్ జిల్లాలో 299పోస్టులు ఉండగా.. మహిళలకు 103 పోస్టులు ఉన్నాయి. రంగారెడ్డి 44, మేడ్చల్ 34 పోస్టులు ఉన్నాయి. అలాగే డైరెక్టర్ ఆఫ్ ట్రెజరర్స్ అండ్ అకౌంట్స్‌లో హైదరాబాద్‌లో 24 పోస్టులు, సివిల్ సప్లైలో 25, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్‌లో 39ఖాళీలు ఉన్నాయి. అంతేకాకుండా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో మేడ్చల్‌లో 25, రంగారెడ్డిలో 28 పోస్టులు ఉన్నాయి. ఇలా మొత్తం గ్రూప్4ఖాళీలు హైద రాబాద్ జిల్లాలో 927, రంగారెడ్డి 465, మేడ్చల్ 379 పోస్టులకు ఖాళీలు ఉన్నాయి.

వాటర్‌వర్క్స్‌లో ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచే ప్రక్రియ చివరిదశలో ఉంది

తెలంగాణ ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్

ఆవిష్కరిస్తున్న తెలంగాణ ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్, ఎంపి బండ ప్రకాశ్, నారాయణ తదితరులు

చిక్కడపల్లి, జనవరి 2 ప్రభాతవార్త: వాటర్‌వర్క్స్‌లో ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచే ప్రక్రియ చివరిదశలో ఉందని తెలంగాణ ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మెట్రోవాటర్ సప్లై సీవరేజ్ బోర్డు ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం రాజ్యసభ సభ్యుడు బండప్రకాశ్, సంఘం అధ్యక్షుడు పి.నారాయణ, ఉపాధ్యక్షుడు వేముల మారయ్యతో కలిసి ఆవిష్కరించారు. జీవో 14 ద్వారా ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు మెరుగైన వేతనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పిల్లల చదువుల కోసం గురుకుల పాఠశాలల్లో సీట్లు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, వర్కింగ్‌ప్రెసిడెంట్ రాజారత్నం, సంతోష్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజు, ఆంజనేయులు, యాదగిరి, జిట్టా జగన్, నాయకులు రాందాస్, అమృత్, రమేశ్, నాగార్జున, వాసు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో ఏకాదశి మహోత్సవాలు

చార్మినార్ పరిసర ప్రాంతాలలో స్వామి వారి పల్లకి ఊరేగింపు

చార్మినార్, జనవరి 2 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలోని పలు ప్రాంతాలలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలలో సోమవారం అత్యంత వైభవంగా శ్రీ ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు జరిగాయి. చార్మినార్ సమీపంలోని చౌక్ మైదాన్ ఖాన్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు సందర్భంగా వందలాన్ని అందంగా అలకరించారు. ప్రముఖ సినీ నటి,రాష్ట్ర బిజెపి నాయకురాలు విజయశాంతి,గోషామహాల్ నియోజకవర్గం శాసన సభ్యులు టి.రాజాసింగ్,దక్షిణ మండలం డిసిపి పి.సాయి చైతన్య,చార్మినార్ సిఐ గురునాయుడుతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించారు. మందిరం నుంచి ప్రారంభమైన స్వామి వారి పల్లకి ఊరేగింపు పాతబస్తీలోని పలు ప్రాంతాలలో కొనసాగిందని మందిరం పూజారులు శృంగారం రమణాచార్యులు,శృంగారం ఆత్రేయ చార్యులు తెలిపారు. ఫత్తేదర్వాజలోని శ్రీ వెంకటేశ్వర స్వామి మందిరంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు జరిగాయి. టిఆర్ఎస్ నాయకులు మల్లిఖార్జున్ యాదవ్,శ్రీనివాస్‌రావులు మందిరంలో పూజలు జరిపారు.

వైకుంఠ ఏకాదశితో ఆలయాల కిటకిట

ఖైరతాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయాలు స్థానికంగానే కాకుండా సుదూరంలో ఉన్నటువంటి వెంకటేశ్వరుని దేవాలయాలు తెల్లవారుజాము నుండే కిక్కిరిసిపోయాయి. ప్రత్యేక పూజాలతో పాటుగా పలు తీపి వంటకాలు స్వామివారికి నైవేధ్యంగా పెట్టడం జరిగింది. ఒకవైపు కొత్త సంవత్సరం కావడం, మరోవైపు వైకుంఠ ఏకాదశి మొదటి వారంలోనే ఆరంభం అనేది భక్తులకు సంతోషాన్ని కలిగించినట్ల యింది. ఎవరికి వరాఉ కుటుంబసమేతంగా దేవాలయాలకు తరలివచ్చి దర్శించుకోవడం, కుంకుమ, పసుపు, పువ్వులు తదితర వంటి వాటితో అర్చనలు చేయించుకోవడం కనిపించినట్ల యింది. ఇందు ఆలయాల నిర్వాహకులు, పండితులు కూడా భక్తులకు అన్ని విధాలుగా తీర్థప్రసాదాలు అందించారు.

కార్వాన్‌లో టీడీపీ బలోపేతానికి కృషి

కాసాని జ్ఞానేశ్వర్‌ని కలిసిన కార్వాన్ టీడీపీ నాయకులు

మెహిదీపట్నం, జనవరి 2, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు బండారి వెంకటేష్ తెలిపారు. గతంలో పార్టీని వీడిన నాయకులు మరల పార్టీలోకి వస్తుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్వాన్ నియోజకర్గంలో టీడీపీలోకి వస్తున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండడంతో నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ని కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా బండారి వెంకటేష్ మాట్లాడుతూ...టీడీపీ అధికారంలో ఉన్నప్పుడే తెలంగాణ ప్రాంతం అన్నిరంగాలలో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. హైదరాబాద్ నగరాన్ని మహానగరంగా విస్తరించి అభివృద్ధి చేసిన ఘనత నారాచంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. కార్వాన్ నియోజకవర్గంలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. తెలంగాణలో రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. కలిసిన వారిలో నాయకులు డాక్టర్ ఏ.ఎస్.రావు, డాక్టర్ లోకేష్, శివరాజ్ ముదిరాజ్ కార్యకర్తలు ఉన్నారు.

సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు బసయాత్ర

ప్రజాసమస్యలను తెలుసుకుంటున్న జిజివైఎఫ్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్

బేగంబజార్, జనవరి 2 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకుగాను దళిత వాడ బసయాత్రను చేపట్టడం జరుగుతుందని గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులుగడ్డం శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. జాంబాగ్ డివిజన్ పరిధిలోని మాలకుంట బస్తీ ఉంటున్న దళితులను ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా 40 ఏళ్లనుంచి ఇక్కడే గుడిసెలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నట్లు స్థానిక ప్రజలు గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో మాలకుంట బస్తీ అధ్యక్షులు శివకుమార్ మాదిగ, బిఆర్ఎస్ నాయకులు జయశంకర్, ఆర్.ఎ.వినోద్ కుమార్, శేఖర్‌నాయక్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు

అంగరంగ వైభవంగా ఉత్సవాలు

పోటోరైటప్:జిటియస్ కాలనీ శ్రీవీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానం ప్రాంగణంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్ష్మీ సుక్తాంహోమం చేస్తున్న కార్పోరేటర్ దేదిప్య విజయ్‌కుమార్

యూసుఫ్‌గూడ, జనవరి 2, ప్రభాతవార్త : ముక్కోటి ఏకాదశి సందర్భంగా వెంగళరావునగర్ జిటియస్ కాలనీ శ్రీవీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానం ప్రాంగణంలో ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 4గంటల నుంచే ఉత్తరద్వారా స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి అసౌ కర్యాలు కలగకుండా ఆలయ కమిటి చైర్మన్ చిన్న రమేస్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈవేడుకల్లో స్థానిక కార్పోరేటర్ దేదిప్య విజయ్ కుమార్ దంపతులు పాల్గొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా నూతన ఆలయ దేవదాయ ధర్మదాయ శాఖ కమిటి నియమించినప్ప టి నుంచి ఆలయంలో అన్ని ఉత్సవాలను సాంప్రదాయ బద్దంగా భక్తి పారవశ్యంలతో భక్తులు ఇన్ని సౌకర్యాలను కల్పిస్తుందన్నందుకు భక్తులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పవన్, సత్యం, ఆదిత్య, దేవేందర్ శర్మ, శ్రీనివాస్ గుప్త, నర్సింగ రావు, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUDGE II ADDL. FAMILY COURT, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.P. No. 1071 OF 2021

Between:
Chennuri Shiva Kumar,
S/o. C. Srinivas, Age: 27 years, Occ: Unemployed, R/o. H.No. 8-3-220/8/10, Yousufguda, Rehmat Nagar, Hyderabad-500045.
...Petitioner

AND

To,
A. Vanitha, W/o. Chennuri Shiva Kumar, D/o. Late Siddappa, Age: 35 years, Occ: Household, R/o. H.No. 30-55, Nandanagar, Gandhinagar, IDPL Colony, Hyderabad-500037
...Respondent

NOTICE

It is hereby informed that the Petitioner herein filed O.P.No. 1071 OF 2021 on the file of the Hon'ble II Additional Family Court, City Civil Court at Hyderabad for divorce against you (Respondent) and posted the matter to **23-03-2023** for your appearance.

Therefore, you are hereby informed that you shall appear before the Hon'ble II Additional Family Court, City Civil Court at Hyderabad on **23-03-2023** at 10.30 a.m. without fail. Otherwise, the matter will be decided in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- JAKKAMSETTI RAVINDRA, Advocate,
11-6-648, Red Hills, Hyderabad.
Counsel for Petitioner.

చిక్కడపల్లి వెంకటేశ్వర ఆలయం ముఖద్వారం వద్ద భక్తులు, అల్వాల్ బాలాజీ ఆలయంలో భక్తులు

కార్యక్రమంలో పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, డాక్టర్ విజయలక్ష్మి తదితరులు, ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగిస్తున్న దృశ్యం

వైకుంఠ ద్వార దర్శనానికి పోటెత్తిన భక్త జనసందోహం

గోవింద నామాలతో హోరెత్తిన శ్రీవారి సన్నిధి

చిక్కడపల్లి.. ఎక్కడ చూసిన భక్త జనసందోహం..ఎటు చూసిన గోవిందభక్త జన సందోహంతో చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం కిటకిటలాడింది. సోమవారం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను పురస్కంచుకుని వైకుంఠ ద్వారదర్శనంతో భక్తులు పులకించిపోయారు. తెల్లవారుజామునన మూడున్నర గంటల నుంచే హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో భక్తులతో హోరెత్తింది. నాలుగు గంటల ప్రాంతంలో దేవాలయం ద్వారాలు తెరుచుకోవడంతో భక్తులు భక్తి పారవశ్యంతో ఊగిపోయారు. 'ఏడుకొండలవాడా వేంకటరమణ గోవిందా.. గోవిందా', 'అపద మొక్కులవాడా అనాథరక్షక గోవిందా...గోవిందా అంటూ జయజయధ్వానాలు చేయడంతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరణలు చేశారు. దాదాపు సోమవారం ఒక్కరోజే లక్షకుపైగా శ్రీవారిని దర్శించుకోవడం విశేషం. గజగజ వణికే చలిని సైతం లెక్క చేయకుండా తెల్లవారుజామున మూడు గంటలకే అలయం వద్ద భక్తులు బారులుతీరి ఉండడం కనిపించింది. అంతకుముందు వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయ వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సుప్రభాత సేవతో స్వామి వారికి కైంకర్యాలు నిత్యారాధనన, పాలాభిషేకం, బంగారు పుష్పార్చనన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎం.అంజన్‌కుమార్ యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగేశ్‌ముదా రాజ్, రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, సంఘసేవకురాలు, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ విజయలక్ష్మి, ఎంవిఎస్ఎం.గుప్తా, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్, ఉదయ్‌కుమార్ భాగవత్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఎంఎన్.శ్రీనివాసరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త సోమా సురేశ్, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, సిఐ ఎన్.సంజయ్‌కుమార్, ముషీరా బాద్ సిఐ జహంగీర్ యాదవ్, ఐపిఎస్, ఐఎఎస్ అధికారులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

బాలాజీ ఆలయానికి పోటెత్తిన భక్తులు

అల్వాల్.. వైకుంఠ ఏకాదశిని పురస్కరిం చుకుని భక్తులు ఆలయాలకు పోటెత్తారు. దేవుని అల్వాల్‌లోని నాలుగు శతాబ్దాలు చరిత్ర కలిగిన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిను ఉత్తర ద్వారం నుంచి దర్శించుకోవడానికి తెల్లవారు జాము 4గంటలు నుంచే భక్తులు బారులు తీరడం జరిగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ శాఖ ఏర్పాట్లు చేసింది. రాజ కీయ ప్రముఖులు అధికార యంత్రాంగం ఏడు కొండలు వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. కార్పొరేటర్లు జితేందర్‌నాథ్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డితో పాటుగా మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ స్థానిక వివిధ పార్టీలకు చెందిన నేతలు స్వామి సన్నిధికి వచ్చారు. ఆలయ ఈఓ నరేందర్ వంశ పారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైయించార్‌లు ఇతర సిబ్బంది భక్తులకు సూచనలు సలహాల ఇస్తూ దర్శనంలో ఎటువంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నారు.

శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు.

నిజాంపేట్.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం నియోజకవర్గంలోని ఆలయాలన్ని భక్తులతో కిక్కిరిసిపోయాయి. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామివారిని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ 16వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల్లో భక్తిభావనలు వెల్లివిరియాలి: ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి.. ప్రజల్లో భక్తిభావనలు వెల్లివిరియాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. చిక్కడపల్లి శ్రీవారి ఆలయంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి మహోత్సవాన్ని పురస్కరించుకుని విజయఫౌండేషన్ అధినేత్రి, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ఎం.విజయలక్ష్మి ఆధ్వర్యంలో భక్తులకు బాదాంపాలును ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, టిఆర్ఎస్ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నేతలు కొండపల్లి మాధవ్, ముచ్చకుర్తి ప్రభాకర్, ఆర్.వివేక్, కొండ్రెడ్డి రాంగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్న సమయంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి కెపిహెచ్‌బి కాలనీ.. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వివేకానందనగర్ డివిజన్‌లోని వేంకటేశ్వరనగర్ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో సోమవారం ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేకంటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగించి భక్తి శ్రద్ధలతో స్థానిక ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జి.సంజీవరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు ఆస్కానీ

100ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీలక్ష్మీనారాయణ ఆలయంలో మర్రి పూజలు

సీతాఫల్ మండి శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

ఎస్సీరోడ్డు వీరహనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్

వెంకటస్వామి సాగర్, ప్రధాన కార్యదర్శి జి.ఎస్.రెడ్డి, కమిటీ సభ్యులు స్వామివారి ఊరేగింపులో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేంకటేశ్వరనగర్‌కు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఊరేగింపు సందర్భంగా హారతులు పట్టి భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వరస్వామిని కొలిచారు.

వైకుంఠ ఏకాదశి న భక్తులతో కళ కళ లాడిన దేవాలయాలు.

బేగంపేట.. వైకుంఠ ఏకాదశి పర్వదినోత్సవాన్ని పురస్కరిం చుకొని పలు ఆలయాలు భక్తులతో కళకళలాడాయి.సికింద్రాబాద్ జనరల్ బజార్‌లోని 100సంవత్సరాల చరిత్ర కలిగిన పూర్తిగా వానమామలై సంప్రదాయం ప్రకారం నిత్య పూజలు నిర్వహించే శ్రీలక్ష్మీనారాయణ ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.ఉదయం నుంచి ఆలయానికి తరలి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అద్దాల మండపంలో స్వామి వారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టు కుంది. ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మాజీఎన్‌డిఎమ్‌ఏ ఉపాధ్య క్షులు, సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, భాజపా నాయకులు మర్రిశశి ధరరెడ్డి స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మర్రిని సత్కరించి తీర్ద ప్రసాదాలు అందజేసారు.

వైకుంఠ ఏకాదశి పూజల్లో పాల్గొన్న పద్మారావు గౌడ్

అడ్డగుట్ట.. వైకుంట ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం సికింద్రాబాద్ సీతాఫల్ మండిలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారం నుండి స్వామి వారిని దర్శించుకున్నారు. పద్మారావు గౌడ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు, కార్పొరేటర్లు సామల హేమ, సునీతలు పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న అతిథులను ఆలయ చైర్మన్ సోములప్రకాశ్, శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

స్వామి వారి అనుగ్రహం డివిజన్ ప్రజలకు ఉండాలి : కార్పోరేటర్ చీరె

బేగంపేట.. వైకుంఠ ఏకాదశి పర్వదినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ ఎస్సీరోడ్డులోని శ్రీవీరహనుమాన్ దేవాయలయంలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్‌లు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సీ.శ్రీధరాచార్యులు కార్పోరేటర్ దంపతులతో పూజలు నిర్వహింపజేసి తీర్ద ప్రసాదాలను అందజేసారు.ఈ సందర్భంగా కార్పోరేటర్ సుచిత్రా శ్రీకాంత్ మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహం ఉండాలని కోరారు.

స్వామి వారిని దర్శించుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయి : ఎమ్మెల్యే సాయన్న

పెరుమాల్ దేవాలయంలో పూజలు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కంటోన్మెంట్, జనవరి 2 ప్రభాత వార్త: స్వామి వారిని దర్శించుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. వైకుంఠ ఏకాదశి పర్వది నాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ శివాజీ నగర్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉత్తర ద్వారం ద్వారా వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం వైకుంఠ ఏకాదశి ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సత్యమూర్తి, చైర్మన్ వై.నర్సారెడ్డి, ధర్మకర్తలు, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తేజ్‌పాల్, కాశిరెడ్డి నరేందర్, మాజీ కో-అప్షన్ సభ్యుడు నరిస్సింహ్మ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, నరేశ్, టిఆర్ఎస్ నాయకులు సదానంద్ గౌడ్, పనస సంతోష్, ముప్పిడి మధుకర్, మురళీ యాదవ్, నవీన్, రాయ్ వెంవకటేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయన్న దంపతులను వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. అదే విధంగా మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, బేవరేజేషన్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన టిడిపి నేత ముప్పిడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త నుంచి ఎరువును తయారు చేసేందుకు ప్లాంట్లు నిర్మాణం

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్

కొత్వాల్‌గూడలో నిర్మించనున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రీసోర్స్ పార్క్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్, అధికారులు

నార్సింగి, జనవరి 2 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కోసం కొత్వాల్ గూడలో నిర్మించనున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రీసోర్స్ పార్క్ ప్రాంతాన్ని సోమవారం మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, అధికారుల బృందంతో కలిసి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మున్సిపల్ శాఖ నుంచే అన్ని డంపింగ్ యార్డుల వద్ద దుర్వాస రాకుండా ఉండేందుకు, చెత్త నుంచి ఎరువును తయారు చేసేందుకు ప్లాంట్లు నిర్మించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఎకరం భూమిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రీసోర్స్ పార్క్‌ను నిర్మిస్తారని, భూమిని చదును చేసేందుకు స్థలంను పరిశీలించామన్నారు. పెద్ద పెద్ద గోతులు ఉండడంతో వీటిని పూడ్చి లెవల్ చేయాలని అధికారులకు మేయర్ సూచించారు. ఈ గుంతలు మూసేందుకు ఎంత ఖర్చు అవుతుందో ఎస్టిమేట్ వేసి చెప్పాలని తెలిపారు. కార్పోరేషన్ ఎస్ఇ శివానంద్, డిఇ యాదయ్య, ఏఇ రాజీవ్, మేనేజర్ వేణుగోపాల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్‌లు స్థలాన్ని కొలిచి ఎంత లోతు, ఎంత వెడల్పు ఉందో తెలుసుకున్నారు. ఎస్టిమేట్ వేసి కౌన్సిల్‌కు అందజేస్తామని, కౌన్సిల్ నుంచి తీర్మాణం చేసి నిధులు మంజూరు చేస్తే పనులు ప్రారంభించడం జరుగుతుందని అధికారులు వివరించారు.

పురవీధుల్లో స్వామివారి రథోత్సవం

వివేకానంద నగర్ కాలనీలోని వైకుంఠ ఏకాదశికి శ్రీభూనీ సమేత వెంకటేశ్వర స్వామి దేవాయలంలో పూజలు నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ పులిగోళ్ళ శ్రీనివాస్‌యాదవ్

యూసుఫ్‌గూడ, జనవరి 2, ప్రభాతవార్త : ధనుర్మాస్ పురస్కరించుకుని వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులు దర్శించుకున్నారు. ఉదయం 4గంటల నుండి ఆలయంలో చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీవారి కల్యాణంతో పాటు విశేష పూజలను నిర్వహించారు. సాయంత్రం శతసహస్ర తులసీ దళర్చన తో పాటు బ్రహ్మశ్రీ కోడగండ్ల శ్రీరామశర్మ గురుజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాలనీలోని పురవీధులల్లో స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా భక్తుల కోలాహలం మధ్య నిర్వహించారు. ఈవేడుకలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఫౌండర్ చైర్మన్ పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో కేశవరావు, గొప్పిరాళ్ళ ప్రకాశ్‌రావు, రామారావు, బొంతు హరికృష్ణ, విజయ్, సురేష్ ముదిరాజ్, శ్రీనువాస్, సైదయ్యపాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం: హోంమంత్రి

హోంశాఖ మంత్రి మహమూద్ అలీని కలిసిన చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ

చార్మినార్, జనవరి 2 ప్రభాతవార్త : మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహ మూద్ అలీ అన్నారు.చార్మి నార్ నియోజకవర్గం బిఆర్ ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలా వుద్దీన్ లోధీతో పాటు పలు వురు నాయకులు కలిసి మంత్రి మహమూద్ అలీకి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ హమేర్,లాయక్ అలీతో పాటు నియోజకవర్గానికి చెందిన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్ని పూజలు చేస్తున్న గోషామహాల్ నియోజకవర్గం బిఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జ్ ప్రేమ్‌కుమార్‌దూత్, యువ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్ యాదవ్‌లు

వైకుంఠ ఏకాదశి ప్రత్యే పూజలో పాల్గొన్న నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, జనవరి 2 ప్రభాతవార్త: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని జియాగూడలోని చారిత్రాత్మక శ్రీ రంగనాథ స్వామిని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి దర్శించుకొని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదం అందజేశారు. ఆలయ నిర్వాహకులు వారిని ఘనంగా శాలువాకప్పి ఘనంగా సన్మానించారు.

మెడికల్ ఆఫీసర్‌ను సన్మానించిన బస్తీ నేతలు

బస్తీ దావఖాన మెడికల్ ఆఫీసర్ మంజూలను సన్మానిస్తున్న అంబేద్కర్ నగర్ బస్తీ నాయకులు

అడ్డగుట్ట,జనవరి 2 ప్రభాతవార్త: రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లోని బస్తీ దావఖానాలో మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె.మంజూల దేవి పదోన్నతిపై అమన్‌గల్ పిహెచ్‌సీకి బదిలీ అయిన సందర్భంగా సోమవారం బస్తీ నాయకులు బత్తుల నారాయణ, రౌతు రాజయ్య, ఎస్.రాము, చిన్నవీరయ్య, జోడి బ్రదర్స్ ఆమెను ఘనంగా సత్కరించారు. నాలుగు సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన డాక్టర్ మంజూల బస్తీలో మెరుగైన వైద్య సేవలు అందించారని బస్తీ నాయకులు అభినందించారు.

సమయ పాలనను పాటిస్తే లక్ష్యాలు చేరుకోవచ్చు : రాజేందర్‌రెడ్డి

హైదర్నాకోట్‌లోని విజయ గణపతి ఆలయంలో 2023.కాలమానిని ఆవిష్కరిస్తున్న బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

నార్సింగి, జనవరి 2 ప్రభాతవార్త : సమయం చాలా విలువైందని, గడిచిన ఏ ఒక్క క్షణాన్ని కూడా మనం తిరిగి వెనక్కి తీసుకురాలేమని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కార్పోరేషన్‌లోని విజయగణపతి ఆలయంలో "నూతన కాల మానిని" ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయ పాలనను పాటిస్తే జీవితంలో ఉచ్చ స్థితికి చేరుకుంటామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు సమయ సూచిక ప్రకారం చదువుకుంటే చాలా సులువుగా ప్రథమ శ్రణుల్లో ఉత్తీర్ణులు అవుతారని పేర్కొన్నారు. పెద్ద పెద్ద నాయకులు, అధికారులు సమయ పాలనను పాటించడం వల్లనే ఆ స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ప్రతీ ఒక్కరికి అంతే సమయం

కార్వాన్ సజ్జిమండి గంగపుత్ర సంఘం అధ్యక్షునిగా ఆనందేశి విజయ్ కిషోర్

మెహిదీపట్నం, జనవరి 2, ప్రభాతవార్త : కార్వాన్ సజ్జిమండి గంగపుత్ర సంఘం నూతన అధ్యక్షునిగా ఆనందేశి విజయ్ కిషోర్ ఎన్నికైనారు. గంగపుత్ర భవనంలో సోమవారం జరిగిన ఎన్నికల ఎలక్షన్ కమిటీ చైర్మన్ గాండ్ల నీరంజన్ బాబు, గుడుమని సదానంద్, మురారి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొని ఆనందేశి విజయ్ కిషోర్‌ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో గంగపుత్ర సంఘం సభ్యులు 95 శాతం పాల్గొని మద్దతు తెలిపినట్లు, ఈ ఎన్నిక 1 సంవత్సరం పాటు కొనసాగుతుందని చైర్మన్ గాండ్ల నీరంజన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు విజయ్ కిషోర్‌ని సంఘం సభ్యులందరు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం విజయ్ కిషోర్ మాట్లాడుతూ గంగపుత్రుల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గంగపుత్రుల కోసం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో సంఘం సీనియర్ సభ్యులు గుడుమని అశోక్ కుమార్, కట్ట రాజయ్య, గుడబోయిన శివరత్నం, కట్ట శివరాజ్, గుడమని అభిమన్యు కట్ట శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

గ్రామపంచాయితీ నిధులను తక్షణమే చెల్లించాలి

ధర్నాకు ప్రయత్నించిన కాంగ్రెస్ నేతలను స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

కాంగ్రెస్ నేతల డిమాండ్

ధర్నాచౌక్, జనవరి 2, ప్రభాతవార్త: తెలం గాణ ప్రభుత్వం వాడుకున్న గ్రామపంచాయితీ నిధులను తక్షణమే తిరిగి చెల్లించాలని కాంగ్రెస్ నేతలు, గ్రామ సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం వివిధ గ్రామాలనుండి వచ్చిన సర్పంచ్‌లతో కలసి కాంగ్రెస్ నేతలు ధర్నాకు ప్రయత్నిం చారు. ధర్నాకు అనుమతి లేదంటూ ఎక్కడి వారిని అక్కడ గృహనిర్బంధం చేయగా కొంతమంది ధర్నాచౌక్ కు చేరుకున్నారు. ధర్నాచౌక్‌లో నిరసన తెలిపేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతలను, గ్రామ సర్పంచ్‌లను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసుల అరెస్ట్‌లను నిరసిస్తూ కేంద్రప్రభుత్వం గ్రామ పంచాయితీలకు మంజూరు చేసిన నిధులను ముఖ్యమంత్రి దారి మళ్లించి, గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. అరెస్ట్ అయిన వారిలో వికారాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి కే.హనుమంతు ముదిరాజ్, పరిగి ఫ్లోర్‌లీడర్ శ్రీనుపవార్, యూత్ అధ్యక్షులు నాగవర్ధన్, గండేడ్ మండల అధ్యక్షులు కే.ఎం.నారాయణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు రాజపుల్లారెడ్డి, జితేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

టిటిడి తరహాలో ఉత్సవాలు జరుపడం అభినందనీయం : మంత్రి తలసాని

సీతాఫల్ మండి కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఆలయ చైర్మన్ నోముల ప్రకాశ్ తదితరులు

అడ్డగుట్ట, జనవరి 2 ప్రభాతవార్త: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా లక్షలాది మంది భక్తులు తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటారని, తిరుపతికి వెళ్లలేక పోతున్న వారికి ఇక్కడే వేంకటేశ్వ ర స్వామిని దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేయడం అభినందనీయమని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఆసికింద్రాబాద్ సీతాఫల్ మండిలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పూజల అనంతరం పండితులు మంత్రి దంపతులను వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఆలయ నిర్వాహకులు నోముల ప్రకాశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్ రెడ్డి, కార్పొరేటర్ సామల హేమ, టిఆర్ఎస్ నాయకులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, బాల్‌రాజ్ యాదవ్, శైలేందర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి అక్రమ అరెస్ట్‌ని ఖండిస్తున్నాం : డా.సత్యం శ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 2, ప్రభాతవార్త : సర్పంచుల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ధర్నాను అణిచివేయాలని రాష్ట్ర ప్రభుత్వం పోలీసులచే కాంగ్రెస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టులు చేయడాన్ని సోమవారం టిపిసిసి సభ్యులు డా.సత్యంశ్రీరంగం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండిగ్ బిల్లులు విడుదల చేసి సర్పంచులను ఆదుకోవాలని గ్రామ పంచాయితీలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదన్నారు. తెరాస 15వ ఆర్థిక సంఘం నిధులను పక్కదోవ పట్టించిందని ప్రతి నెల ఇవ్వాల్సిన 250 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం అనాసక్తి చూపుతోందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులని రాష్ట్ర ప్రభుత్వం తప్పుదోవ పట్టించిందని వారి నిధులు విడుదల చేయాలనీ సర్పంచుల తరపు నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య యుతంగా పోరాటం చేస్తుంటే పోరాటాన్ని అణచివేయాలని రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ నాయకుల్ని అరెస్ట్ చేయడం చాలా దారుణమని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ సర్పంచులకు అండగా ఉంటుందని వారికి నిధులు వచ్చేదాకా పోరాటం చేస్తుందన్నారు.

బిజెపిలో కష్టపడి పనిచేసే కింది స్థాయి కార్యకర్తలకు గుర్తింపు

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలుగా నియమించబడ్డ విజయశాంతిని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పోరేటర్ కోడిచర్ల మహేందర్

యూసుఫ్‌గూడ, జనవరి 2, ప్రభాతవార్త : బిజేపి పార్టీలో కష్టపడి పనిచేసే కింది స్థాయి నుంచి నాయకులు కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్ అన్నారు. సోమవారం బిజేపి సీనియర్ నాయకురాలు విజయశాంతిని జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియమించబడ్డ సందర్భంగా పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు తరలివెళ్ళి ఆమెను మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువతో పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ పులిగోళ్ళ శ్రీలక్ష్మీ యాదవ్, మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు పలిగోళ్ళ శ్రీనివాస్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్, ప్రధానకార్యదర్శి బొంతు హరికృష్ణ, సీనియర్ నాయకులు ఏడుకొండలు పాల్గొన్నారు.

పూల్‌బాగ్ వెంకటేశ్వర స్వామి మందిరంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు

చార్మినార్,జనవరి 2 ప్రభాతవార్త : పాతబస్తీ లాల్‌దర్వాజ సమీపంలోని పూల్‌బాగ్ శ్రీ వెంకటేశ్వర స్వామి మందిరంలో సోమవారం జరిగిన శ్రీ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి, చాంద్రాయణగుట్ట నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సీతారాంరెడ్డి, మందిరం కమిటి చైర్మన్ లెనిన్ బాబుతో పాటు పలువురు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి, సంప్రదా యాలు చాలా గొప్పవని తెలిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించారు.

సిఐ దురుసుగా ప్రవర్తించాడని పిఎస్ ముందు ధర్నా

హైదరాబాద్, జనవరి 2,ప్రభాతవార్త: టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఇంటికి వెళ్తుంటే తమను అడ్డుకుని అరెస్ట్ చేసి బంజారాహిల్స్ సిఐ తమ పట్ల దురుసుగా ప్రవర్తించాడని ఖైర తాబాద్ కార్పొరేటర్ విజయా రెడ్డి సోమవారం పిఎస్ ముందు అనుచరులతో కలిసి ధర్నా చేశారు. సిఐకి వ్యతి రేకంగా నినాదాలు చేశారు. కార్పొరే టర్‌కు ఇలాంటి పరి స్థితి ఎదురైతే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. సిఐ తమను టార్గెట్ చేస్తున్నాడని ఎవరి డైరెక్షన్‌లో పనిచేస్తున్నారని నిలదీశారు.

జీఓ 59లోని అవకతవకలు సరి చేయాలి

అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు అందజేస్తున్న పాలబిందెల శ్రీనివాస్

నిజాంపేట్, జనవరి 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఓ 59లో జరుగుతున్న అవకతవకలపై సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యాలయంలోని ప్రజావాణిలో సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ అడిషనల్ కలెక్టర్ ఏనుగుల నర్సింహారెడ్డికి ఫిర్యాదు చేశాడు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జీఓ నెంబర్ 59లో అనేక అవకతవకలు ఉన్నాయని, వాటిని సరిచేసి తెలంగాణ ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, బాలనర్సమ్మ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌ను కలిసిన మెట్టుగూడ నేతలు

మెట్టుగూడ, జనవరి 2 ప్రభాతవార్త: స్థానిక సమస్యలపై స్పందించి వాటిని పరిష్కరించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ పేర్కొన్నారు. మెట్టుగూడ డివిజన్ అధ్యక్షులు ఏఈఆర్ క్రిష్ణ, నాయకులు రాజేష్ గౌడ్ పెద్దన్న, ఏ.ప్రకాష్, కె.క్రిష్ణ, అశోక్, వేణు, శ్రీనివాస్‌తో పాటు పలువురు డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ కలిసి ఆయనకు స్థానిక సమస్యలపై మాట్లాడారు. అందుకు పద్మారావుగౌడ్ సానుకూలంగా స్పందించారు.

సిఎండీ ప్రభాకర్‌రావును కలిసిన విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్

సిఎండీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న అంజయ్య, అశోక్ తదితరులు

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ (విఏఏఏటి) ప్రతినిధి బృందం సోమవారం ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండీ ప్రభాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిసింది. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య నేతృత్వంలోని ప్రతినిధులు సిఎండీకి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్య క్రమంలో అసోసి యేషన్ ప్రెసిడెంట్ అశోక్, వైస్ ప్రెసి డెంట్ షరీఫ్, వెంకటే శ్వర్లు, పర మేష్, వీరస్వామి, అనిల్, స్వామి తదితరులు ఉన్నారు.

రెయిన్‌బో హోం నుండి బాలిక అదృశ్యం

ధర్నాచౌక్, జనవరి 2, ప్రభాతవార్త: ముషీరాబాద్ లోని అమన్‌వేదిక రెయిన్‌బో హోం నుండి ఒక బాలిక అదృశ్యం అయిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ముషీరాబాద్ సీఐ జహంగీర్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ బారంపల్లి కి చెందిన శిరీష అలియాస్ రేణుక (13) ముషీరాబాద్ లోని రెయిన్‌బో హోంలో ఉండి చదువుకుంటోంది. ఈ నేపథ్యంలో జనవరి 1 వతేదీ ఆదివారం హోం ఇన్‌చార్జి ఎం.సదాలక్ష్మి హోంలో ఉండవలసిన రేణుక కనిపించకపోవటంతో పరిసర ప్రాంతాలలో గాలించారు. అయినప్పటికీ రేణుక ఆచూకీ తెలియకపోవటంతో సీసీ కెమేరాలు పరిశీలించగా ఉదయం హోంలోని వెనుక గేటు నుండి రేణుక బయటకు వెళ్లినట్లు గుర్తించారు. రేణుక ఆచూకీ కోసం సదాలక్ష్మి ముషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసుగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ తెలిపారు.

బాలానగర్ నాలా కబ్జానీ అడ్డుకోండి : కూకట్‌పల్లి అఖిల పక్షం

జోనల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న అఖిల పక్షం నేతలు

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 2, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిడిపి, సిపిఐ, సిపిఎం అఖిల పక్ష నాయకులు జోనల్ కమీషనర్ మమత, డిప్యూటి కమీషనర్ రవీంద్రకుమార్‌ను సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. బాలానగర్‌లోని గడ్డిచేను అనే ప్రాంతం దగ్గర జరుగుతున్న నాలా కబ్జాను అడ్డుకొని అక్రమ కట్టడాలను కూల్చివేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ బాలానగర్‌లో వర్షాకాలంలో వచ్చే వర్షాలకు కళ్యాణ్‌నగర్, చెరబండరాజు కాలనీల్లో కొన్ని వేల మంది ఇల్లు పూర్తిగా మునిగిపోతాయని గతంలో వరద లొచ్చినప్పుడు స్థానికులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ప్రత్యేకంగా అధికార పార్టీ అండతో స్థానిక టిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అండలతో ఈ అక్రమ కబ్జాలు, కట్టడాలు జరుగుతున్నాయని అన్నారు. చెరువులు, నాలాలు కబ్జాలు, అక్రమ కట్టడాలు కూకట్‌పల్లి నియోజకవర్గంలో సర్వసాధారణం అయ్యిందని దీనికి పూర్తిగా జిహచ్ఎంసి వైఫల్యం చెందిందని ఆరోపించారు. అక్రమదారులపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుష్పారెడ్డి, నాగిరెడ్డి, విజయ్‌కుమార్, రామ్మోహన్, నాగేశ్వరరావు, క్రిష్ణా తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన పరిశోధనల దిశగా ఒయూ

తార్నాక, జనవరి 2, ప్రభాతవార్త: మెరుగైన పరిశోధనల దిశగా అధ్యాపకులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఉత్తమ పరిశోధనా అవార్డులను ఒయూలో ఈ నెల 3న ప్రధానం చేయనుంది. ఓ.యూ యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ. మల్లేశం నేతృత్వంలో ఠాగూ ర్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. డీఆర్‌డీఓ సీనియర్ శాస్త్రవేత్త డా. సతీస్‌ష్‌రెడ్డి, కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొ.బీజే రావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

పాఠశాలలే విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది

విద్యార్థులకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న వారాల రాజు, ప్రధానోపాధ్యాయులు

పేట్‌బషీరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రాథమిక పాఠశాలలోనే పునాది ఏర్పడుతుందని కుత్బుల్లాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఖాజాపాష అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి వెన్నెలగడ్డ ప్రభుత్వ పాఠశాలలో వారాల రాజు సహకారంతో విద్యార్థులకు సోమవారం గుర్తింపు కార్డులు, బెల్టులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రధానోపాధ్యాయుడు ఖాజా పాష మాట్లా డుతూ విద్యార్థులకు ప్రాథమిక పాఠశాలలోనే బంగారు భవిష్యత్తుకు పునాది పడుతుందని, ఆది నుంచే విద్యా ర్థులు వినయం, సంస్కారం, క్రమశిక్షణ, పట్టుదలను అలవరచుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి గౌరవం, ప్రతిష్ఠ తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత, ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, గొడుగు శ్రీనివాస్,ఎం. శ్రీనివాస్, తుకారం, అనిల్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
S.O.P.No. 131 of 2022.

Between: -
1. **Palisetty Ramesh,** S/o: P.Simhachalam,
2. **P. Mohit,** S/o: Sri Palisetty Ramesh,
3. **Ms. P. Bhanu Rekha,** D/o: Sri Palisetty Ramesh. ...Plaintiff's 1 to 3

AND

1. **The Gujarat Heavy Chemicals Limited,** Represented by its Managing Director
2. **Whomsoever concern.** ...Defendants.

TO ALL CONCERN

The Notice is hereby issued to inform the general public and whomsoever it may concern and all concerned that the above-mentioned plaintiff's Nos. 1 to 3 have filed a Succession Original Petition bearing No. 131/2022 under section 372 of the Indian Succession Act, to declare themselves as successors of deceased Smt. P. V. Ratna for 1000 shares of Gujarat Heavy Chemicals Limited., from certificate Nos. 112715 to 112724 and with from distinctive Nos. 25907916 to 25908915 who died on 31-05-2021, and the matter is posted to 18-01-2023 before the Hon'ble I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD, at 10-30A.M. S.O.P. No. 131 of 2022. for appearance and filing of written statement who ever fails to appear shall be declared as ex-parte and the matter will be proceeded against all concern.

(BY THE ORDER OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD)

V. YAGNADUTT
ADVOCATE
PLOT No.213, Railway Colony, Bolaram, Secunderabad-500 010,
Cell Phone No.99482 97875,
Email I'd vemuriyagnadutt@yahoo.com

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT: AT : L.B.NAGAR
O.P.No. 734 OF 2022

Between :
Madgula Sattamma & others ...Petitioner

AND

All concerned ...Respondents
To
All concerned

NOTICE

That the above named petitioner is filed petition U/Sec. 29 & 30 of Hindu Minority and Guardianship Act of 1956 to Seeking permission from the above mentioned Hon'ble court to sell property of petitioners trust for the welfare of its beneficiary namely master Minor Madgula Lavanya & Madgula Ram Charan.Any concerned person or persons claiming below schedule property of Minor Madgula Lavanya & Madgula Ram Charan may present before above said court on 30.01.2023 at 10.30 A.M. along with related documents or else this Hon'ble court may take appropriate steps for further proceedings.

SCHEDULE PROPERTY

All that piece and parcel of land bearing plot No. 202, admeasuring 178 Sq. yards or equivalent to 148.82 Sq. Mets, in sy. No. 317 to 322, situated at Ragannaguda, H/o. Turkyamjal Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District and bounded by: North: 30" Wide Road, South: Neighbours Land, East: Plot No.203, West: Plot No.201

// By Order of the court //

T. ASHOK
Advocate
H.No.7-32/1, Sai Nagar Colony
Pedda Amberpet, Abdullapurmet
Ranga Reddy District.
Ph: 9848267060

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURTS HYDERABAD
O.S. NO: 167 of 2021

Between:
Arunasri M. Reddy ...Applicant/Petitioner

And

Dr. Prakash Suri and 11 others
9) **Kiran Suri** S/o: Prakash Suri Aged: Major, Occ.Business,
10 **Susum Suri** D/o: Prakash Suri Aged: Major, Occ.Business,
11) **Kamini Suri** D/o: Prakash Suri Aged: Major, Occ.Business,
12) **Punam Suri** D/o: Prakash Suri Aged: Major, Occ.Business,
All the Defendants no:9 to 12 are R/o: 12-2-823/A/18, Mehdipatnam, Hyderabad-500028 ...Respondents.

Whereas the Applicant/Petitioner has filed aL.G.O.P.against you no: 1 to 12. And, the Hon'ble Court directed issue of summons through paper publication upon you i.e. Respondents no: 9 to 12. It is hereby informed to you that the above matter is posted on 25.01.2023 at 10:30A.M. without fail. As such you are called upon to appear on the said date and time and proceed as per Law. Otherwise, the matter will be decided on the base of available material treating you as ex-parte.

By the order of the Hon'ble Court.

Sd/- N. NAGENDRA BABU
A. SRINIVASNETHA,
Advocates,
Flat no:303, Reliance Apartments, ErrumManzil, Hyderabad - 5000013
Mobile : 9848268811

IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE: R.R.DISTRICT: AT NTR NAGAR
E.P.No. 118 OF 2014 in O.S.No. 1890 OF 2009

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., ...Decree holder

AND

Mr. J.Rajendernath and Others., ...Judgment debtors

JDR.No.1: Mr. J.Rajendermath, S/o. J. Raghunath Rao, R/o. Plot No.94 & 95, Sri Balaji Hills, Pandu Ranga Nagar, Attapur, R.R.Dist.
JDR.No.5: Ms. J.Jyothi, W/o. J. Rajendernath, R/o. Plot No.94 & 95, Sri Balaji Hills, Pandu Ranga Nagar, Attapur, R.R.Dist.

TO WHOMSOEVER IT MAY BE CONCERN

In the above mentioned E.P, the below mentioned property is brought for sale to realize the Decree Debt Rs.3,74,796/- Auction is going to be held on 9.1.2023 at Court premises at 10.30 A.M., Therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which opened to one and all.

SCHEDULE JOINTLY PROPERTY BELONGING TO JDR.Nos.1 & 5 Mr.J.RAJENDRANATH AND MRS.J.JYOTHI REGISTERED VIDE SALE DEED No.12230/2006. Dt:08.09.2006.

All that the House bearing Nos. 94 & 95 Part in part of survey No.361, admeasuring 201.00 Sq.Yds equivalent to 168.00 Sq.Mtrs., (Out of 326.00 SqYds), Situated at Attapur Village, Rajendranagar Mandal & Municipality, Ranga Reddy Dist A.P., Under the S.R.O: Rajendranagar and within the following boundaries: North: Plot No.95/Part, South: Plot No.93, East: Plot No.98, 99 West: 20-00 Wide Road

((BY ORDER OF THE COURT))

Sd/- R.CHAKRADHAR,
ADVOCATE FOR DHR,
H.NO.6-1-295/1, II FLOOR, NEAR N.T.R.STATUE, PADMARAO NAGAR, SECUNDERABAD.

IN THE COURT OF THE PRL. SR.CIVIL JUDGE: R.R.DISTRICT: AT NTR NAGAR.
E.P.No. 133 of 2012 in O.S.No. 246 of 2010

Between:
M/s Margadarsi Chit Fund Pvt Ltd, ...Decree Holder

and

Mr. B.Sudhakar and Others., ...Judgment Debtors

Mr. J.Rajendernath, S/o J.Raghunath Rao, A/a 45 Yrs, R/o Plot No.94 & 95, Sri Balaji Hills, Pandu Ranga Nagar, Attapur, R. R.District. ...JDR.No.02

TO WHOMSOEVER IT MAY BE CONCERN

In the above mentioned E.P., the below mentioned property is brought for sale to realize the Decree Debt Rs.2,67,662/- Auction is going to be held on 09.01.2023 at Court premises at 10.30 A.M., Therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which opened to one and all.

SCHEDULE OF PROPERTY BELONGING TO JDR.No.2 Mr.J.RAJENDERNATH

All that the House on Plot bearing Nos.94 & 95/Part, in Part of Survey No.361, admeasuring 201.00 Square Yards equivalent to 168.0 Sq.mtrs., (Out of 326.0 Sq.Yds), situated at ATTAPUR VILLAGE, Rajendranagar Mandal & Municipality, Ranga Reddy District, A.P, Under the Sub-Registration Division of Rajendra nagar, and bounded by as: North: Plot No.95/Part, East: Plot Nos.98 & 99, South: Plot No.93, West: 20' Wide Road. The terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said Court.

((BY ORDER OF THE COURT))

Sd/- R.CHAKRADHAR,
ADVOCATE FOR DHR,
H.NO.6-1-295/1, II FLOOR, NEAR N.T.R.STATUE, PADMARAO NAGAR, SECUNDERABAD.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

సంక్షిప్త నిట్ నెం.51/SE(M)/సికింద్రాబాద్ జోన్/GHMC/2022-23, తేది: 02.01.2023
క్ర.సం.1. నిట్ నెం. పైన పేర్కొన్నది. పనుల సంఖ్య 13 పనులు, అంచనా మొత్తం (రూ.లక్షలలో): రూ.933.20, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: బిడ్ డాఖలు ప్రారంభ తేదీ, సమయం: తేది: 03.01.2023 మ.1.00 గం., బిడ్ డాఖలు మూసింపు తేదీ, సమయం: తేది: 10.01.2023 మ.1.00 గం., అధికారి పేరు, చిరునామా, సెల్ నం: SE, సికింద్రాబాద్ జోన్, GHMC, సెల్ నం.9989930374. మొత్తం 13 పనులు, రూ.933.20. తదుపరి వివరాలు https://www.tender.telangana.gov.in పద్ధ చూడవచ్చును. సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు, సికింద్రాబాద్ జోన్, GHMC
DIPR.No.10887-PP/CL/Advt/1/2022-23, తేది: 02.01.2023

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-IV ADDL. M.M. COURT: MEDCHAL MALKAJGIRI DISTRICT AT: L.B.NAGAR
O.S.NO. 2279 OF 2022

Between :
Sri. Kunta Venkata Narender Rao and others ...Plaintiffs

AND

All concerned And Others ...Defendants

To
D1). Whom so ever it may concern (All Concerned)
2. Tahsildar Ghatkesar Mandal, Ghatkesar, Medchal-Malkajgiri Dist.
3. Tahsildar Uppal Mandal, Uppal, Medchal-Malkajgiri Dist.

Please take notice that the Plaintiffs filed the above suit against Defendant No.2 & 3 and All concerned for Declaration. The said suit O.S.No. 2279 of 2022 stands posted on 09-01-2023 for appearance and W.S. of the Defendants. Therefore if anyone have objection they should be present in person or through Advocate on the aforesaid date at 10-30 A.M. at Hon'ble Principal Junior Civil Judge-CUM-IV ADDL M.M.court Medchal Malkajgiri dist, at L.B.Nagar. Otherwise, you will be set exparte on the said day and the Suit will be decided on merits.

By Order of the Court
M.NAVANEETHA RAO
V.ARAVINDA RAO,
Advocates
H.No.3-11-385, Shivaganga Colony, L.B.Nagar, Hyderabad-74.
Phone : 7396517776.

IN THE COURT OF THE HON'BLE I-ADDL.JUNIOR CIVIL JUDGE: AT MALKAJGIRI, MEDCHAL DIST
OS.NO: 726 OF 2021

Between :
Sri. Ramidi Ram Reddy & Another ...PLAINTIFFS

AND

Sri. K. Mallesh & Others ...DEFENDANTS

Take Notice that the above suit is filed against you for Suit for Declaration of Title and declare the defendants documents as null and void with the consequential relief of Perpetual Injunction in respect of **Plot No. 239, admeasuring 200 Sq Yards** in Survey No. 353 (Part), 354, 355

అవయవదానం ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం

జయచంద్రారెడ్డి ట్రస్ట్ సేవలు అభినందనీయం : మంత్రి హరీష్‌రావు

సర్టిఫికేట్లను అందజేస్తున్న మంత్రి హరీష్‌రావు, సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, జనవరి 2 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కెల్లా అవయవదానంగొప్పదని, అవయవాలద్వారా ఎనిమిది ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేసిన వారమవుతామని మంత్రి టి.హరీష్‌రావు పేర్కొన్నారు. జయచంద్రారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చింతల్‌కుంటలో అమరావతి కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటుచేసిన అవయవదానంపై అవగాహన కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ అవయవ దానంపై ప్రజలకు అపోహలు ఉన్నాయని అవగాహన కల్పించాల్సిన అవసరమెంతైనా ఉందన్నారు.అవయవ దానం ద్వార తాము చనిపోయిన జీవించే అవకాశముంటుందన్నారు. అన్ని రాష్ట్రాలకు తెలంగాణ జీవన్‌దాన్ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. బ్రెయిన్‌డెడ్ అయిన వారి కుటుంబ సభ్యులను చైతన్యపరిస్తే మరికొందరికి ప్రాణం పోయవచ్చన్నారు. గాంధీ ఆసుపత్రిలో రూ. 35కోట్లతో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ బ్లాకును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ జయచంద్రారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవయవదానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అవయవదానం చేయడానికి ముందుకు వచ్చిన 250మందికి మంత్రి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేతులమీదుగా సర్టిఫికేట్లను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల శ్రీనివాస్, ట్రస్ట్ ఛైర్మన్ కమలాసుధీర్‌రెడ్డి, జీవన్‌దాన్ ఇంఛార్జి డాక్టర్ స్వర్ణలత, దేవిరెడ్డి నర్సింహారెడ్డి, చల్లా రామకళ్యాణ్, రమాకాంత్, పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

టిఎన్జీవో ఉద్యోగుల కేంద్ర సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ : మంత్రి

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 2 ప్రభాతవార్త: టిఎన్జీవో వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఉద్యోగుల కేంద్ర సంఘం 2023 డైరీ, క్యాలెండర్‌ను వ్యవసాయ సహకార, మార్కెటింగ్ శాఖమాత్యులు నిరంజన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఉద్యోగుల సేవలను ప్రశంసిస్తూ నూతన సంవత్సరంలో కూడా రైతులకు సేవలు ఇదేవిధంగా కొనసాగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎన్జీఎస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, కార్యదర్శి ప్రతాప్, మార్కెటింగ్ సంచాలకులు లక్ష్మీబాయి, అడిషనల్ డైరెక్టర్లు లక్ష్మణుడు, రవికుమార్, చిలక నరసింహారెడ్డి, ఫస్యుద్దిన్, అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణం

విష్ణు సహస్రనామ పారాయణం చేస్తున్న దృశ్యం

మల్కాజిగిరి, జనవరి 2 ప్రభాతవార్త: విష్ణు సహస్రనామ కమిటీ మల్కాజిగిరి ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్‌లో 1008 మంది ఆస్తికులు 130 మంది రిత్వికులతో 11 సార్లు విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా నిర్వహించారు. దర్శనం శర్మగారు సంధానకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి సుబ్రహ్మణ్యం, లలితా పీఠం పీఠాధిపతి బ్రహ్మానంద సరస్వతి స్వామి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కొడకండ్ల రాధాకృష్ణ శర్మ, వేద భవన్ నిర్వాహకులు శ్రీరామ్ ఘనాపాటి, కుప్ప శ్రీనివాసశాస్త్రి పూజా కార్యక్రమాలు వేద పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటున్న భక్తులు

వనస్థలిపురం, జనవరి 2 ప్రభాతవార్త: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయం, చింతలకుంట జనప్రియహోమ్స్ కాలనీలోని శ్రీ గోదా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయం, పలు ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారు జామునుండే పెద్ద ఎత్తున భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఈ నెల 13న జనప్రియహోమ్స్ కాలనీలోని శ్రీ గోదా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోదా కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ ఛైర్మన్ పి.వి.నర్సింహ్మారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కె.లక్ష్మయ్య, జగదీష్‌కుమార్‌గుప్త, శ్యామల, రామతులసి, చామర్తి పాండురంగారావు, సాంబశివరావు, శాంతా, విజయలక్ష్మి, స్వరూప, వనజ, మంగళ, మహేష్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్య పునరావృతం కాకుండా చూడాలి : కార్పొరేటర్

రోడ్డుపై నిలిచిన మురుగునీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్

హయత్‌నగర్, జనవరి 2 ప్రభాతవార్త: డ్రైనేజీ మ్యాన్‌హోళ్లను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించి ప్రజలకు మురుగు, దుర్భంద సమస్య లేకుండా చూడాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోని నక్కబస్తీలో సీసీరోడ్డు నిర్మాణంలో భాగంగా డ్రైనేజీ మ్యాన్‌హోల్ ధ్వంసమై మురుగునీరు రోడ్డుపై నిలవడంతో దోమలు, దుర్గంధం వ్యాపిస్తోందన్న కాలనీవాసుల కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం బస్తీలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆయనకు సమస్యను వివరించారు. మ్యాన్‌హోల్‌నుంచి బయటకు వస్తున్న మురుగునీరు రోడ్డుపై చేరడంతో అటుగానడవలేని పరిస్థితిని నెలకొందని తెలిపారు. దీంతో కార్పొరేటర్ జీహెచ్ఎంసీ సిబ్బందిని పిలిపించి మ్యాన్‌హోల్‌ను శుభ్రం చేయించారు. మరోసారి సమస్య పునరావృతం కాకుండా చూడాలని వెంటనే ధ్వంసమైన మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు గంగాని శ్రీను, సిరికొండ సురేష్, బాలునాయక్ పాల్గొన్నారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, జనవరి 2 ప్రభాతవార్త: వైకుంఠ ఏకాదశి సందర్భంగా మలక్‌పేటలోని పలు దేవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ హరిహర క్షేత్రంలో వెంకటేశ్వర స్వామివారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టీ సూగూరు రమేష్, సభ్యులు రొడ్డ రమేష్‌రావు, సరాపు శ్రీహరి, శెట్టి విజయ్ కుమార్, వనం సత్యేందర్, పారిజాతరెడ్డి, రేణుఅగర్వాల్, చంద్రశేఖరశ్మ, ఇఒ మార్తాండరావు, అర్చకులు మంగళగిరి శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

మూసారాంబాగ్‌లో... ఎస్‌బిఐ ఆఫీసర్స్ కాలనీ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో డివిజన్‌కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొక్క గోవర్ధన్ రెడ్డి, బొక్క మధుసూదన్‌రెడ్డి, ఆలయ ప్రతినిధులు పూర్ణచందర్, హరిగోవింద్, గోవర్ధన్‌రెడ్డి, రాములు, సందీప్, దినేష్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి దంపతులు

ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి దంపతులు

తుర్కయంజాల్, జనవరి 2 ప్రభాతవార్త: వైకుంఠ ఏకాదశి సందర్భంగా తుర్కయంజాల్‌లోని ఆది వెంకటేశ్వరస్వామి ఆలయంలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి దంపతులు ఉత్తరద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కిషన్‌రెడ్డి దంపతులకు వేదపండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రైతుబంధు కోఆర్డినేటర్ కందాల బాల్ దేవ్ రెడ్డి,ఆలయ చైర్మన్ నోముల అశోక్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కొంతం యాదిరెడ్డి, మేతరి శంకర్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ధర్నాకు తరలిన నేతలు.. అరెస్టు

రాఘవేందర్‌రెడ్డిని అరెస్టు చేస్తున్న పోలీసులు

సరూర్‌నగర్, జనవరి 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల హక్కులను బిఆర్ఎస్ ప్రభుత్వం కాలరాయడాన్ని నిరసిస్తూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన ధర్నాకు మహేశ్వరం నియోజకవర్గంనుండి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి తదితరులు తరలివెళ్ళారు. ఆందోళన చేస్తున్న వారిని అక్కడ పోలీసులు అరెస్టు చేసి జూబ్లిహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై వదిలిపెట్టారు.

బిజెపిలో చేరాలని బెదిరిస్తున్నారు

సైదాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: బిజెపిలో చేరకపోతే చంపేస్తామని కొంతమంది తనను బెదిరిస్తున్నారని సింగరేణి కాలనీకి చెందిన ఇందు వాపోయింది. గతంలో తన ఇంటిపై దాడి చేసినప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేశానని, అయితే వారు తమ బెదిరింపులకు మాత్రం ఆపడం లేదని, తనతో పాటు తన కూతుళ్లను కూడా బెదిరిస్తున్నారని, అసభ్యంగా మాట్లాడుతూ తమను వేధింపులకు గురిచేస్తున్నారని ఆమె వాపోయింది. తాను టిఆర్ఎస్‌లో ఉన్నానని, స్థానికులకు ఏ సమస్య వచ్చినా తన వంతు సహాయం చేస్తున్నానని, తనకు ప్రభుత్వం, టిఆర్ఎస్ నాయకులు అండగా నిలబడాలని ఆమె కోరారు. తనకు రక్షణ కల్పించకపోతే చావే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, జనవరి 2 ప్రభాతవార్త : ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ డి.శ్రీనివాస్ తెలిపారు. జాతీయరహదారిలో కొత్త విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేయడంతోపాటు, విద్యుత్ మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు. ఉప్పల్ ప్రధాన రహదారి, లక్ష్మారెడ్డికాలనీ, రాఘవేంద్రనగర్‌కాలనీ తదితర ప్రాంతాల్లో 12 గంటల నుంచి 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు.

హబ్సిగూడలో... హబ్సిగూడసబ్‌స్టేషన్ పరిధిలోని నాచారం సెక్షన్‌పరిధిలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ రాంరెడ్డి తెలిపారు. హబ్సిగూడ పరిధిలోని నాచారం పారిశ్రామికవాడ, రహేజా అపార్ట్‌మెంట్, తెలంగాణ ఫుడ్స్, సాహి ఎక్స్‌పోర్ట్సు, రాధా ఐరన్, సిఎఫ్‌సి, ఎపి ఫుడ్స్, క్లాసిక్ టైల్స్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని అపరేషన్స్ ఎడిఇ దశరద్ తెలిపారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి.. ఆలయాలకు పోటెత్తిన భక్తులు

జిల్లెలగూడ శ్రీవారి ఆలయంలో పూజలు చేసిన రాజా సంజయ్ గోపాల్, బొక్క రాజేందర్‌రెడ్డి తదితరులు

పూజలు చేసిన నర్సింహారెడ్డి

శ్రీవారిని దర్శించుకున్న మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

బడంగ్‌పేట్‌లో పూజలు చేసిన ఎమ్మార్వో జనార్ధన్‌రావు

సరూర్‌నగర్, జనవరి 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తర ద్వారం ఉన్న ఆరుదైన చారిత్రక ఆలయాల్లో ఒకటైన మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి పర్వదిన పూజలు ఘనంగా జరిగాయి. అతి పురాతనమైన ఈ ఆలయానికి తెల్లవారు జాము నుండే భక్తులు వందల సంఖ్యలో పోటెత్తారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ ఇఒ శ్రీనివాస్‌రెడ్డి, ఇంఛార్జి ఇఒ మురళీకృష్ణల ఆధ్వర్యంలో మాజీ ధర్మకర్తలు బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్, చింతపట్ల జ్ఞానేశ్వరచారి, పోరెడ్డి జంగారెడ్డి, మాదరి రమేష్, సుర్వి లతా శేఖర్‌గౌడ్, జలిగం జంగయ్యలు ఏర్పాట్లు చేశారు. కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి సైతం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఫ్యామిలీ మెంబర్ రాజా సంజయ్ గోపాల్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లెలగూడ, మీర్‌పేట్‌తో పాటు వివిధ ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి ఉత్తర ద్వారంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అదే విధంగా రంగారెడ్డి జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, చల్లా శశిరేఖలు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చల్లా కవితా బాల్‌రెడ్డి, సిద్దాల మౌనిక శ్రీశైలం, డిసిసి ఉపాధ్యక్షుడు ఎరుకల వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో ఎమ్మార్వో పూజలు... వైకుంఠ ఏకాదశి సందర్భంగా బడంగ్‌పేట్‌లోని కాశీబుగ్గ శ్రీ పద్మావతీ అలివేలు మంగా సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బాలాపూర్ మండల తహశీల్దార్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు మంగు రాఘవరావు, ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బేతి దంపతులు

శ్రీవారిని దర్శించుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బేతి తదితరులు

ఉప్పల్, జనవరి 2 ప్రభాతవార్త : తిరుమల శ్రీవారిని సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డితో పాటు, మాజీ కార్పొరేటర్ బేతి స్వప్న, టిఆర్ఎస్ నేతలు బేతి సుమంత్‌రెడ్డి,పల్ల మహేందర్‌రెడ్డి, అనిత, కిరణ్‌కుమార్ రెడ్డి తదితరులు స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

వైకుంఠ దర్శనానికి కిక్కిరిసిన భక్తులు

శ్రీమన్నారాయనుడిని ఊరేగిస్తున్న భక్తులు

ఎల్.బి.నగర్, జనవరి 2 ప్రభాతవార్త: వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయాల వద్ద భక్తులు కిక్కిరిసిపోయారు. ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలోని శ్రీఅష్టలక్ష్మి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవాలయాన్ని పుష్పాలతో అత్యంత వైభవంగా ముస్తాబు చేశారు. శ్రీమన్నారాయణ దర్శనం కోసం దేవాలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లను చేసింది. వైకుంఠ ప్రత్యేక ద్వారం ద్వారా వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక అర్చనలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. దేవాలయం కమిటీ ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, కోశాధికారి అయిత అంజయ్యగుప్తా, మ్యాదం సుధాకర్‌గుప్తా, శ్రీనివాస్ గుప్తా, శ్రవణ్‌గుప్త పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : మక్సూద్ అహ్మద్

రేవంత్‌రెడ్డి, షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న మక్సూద్

మలక్‌పేట, జనవరి 2 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని సెట్విన్ మాజీ ఛైర్మన్ మక్సూద్ అహ్మద్ పేర్కొన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీమంత్రి షబ్బీర్‌అలీ, మాజీ ఎంపి మల్లు రవిలను మక్సూద్ అహ్మద్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో మలక్‌పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ కమిటీలను ఏర్పాటుతోపాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

అభివృద్ధిని విస్మరిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం : రామ్‌రెడ్డి

ఆందోళన చేస్తున్న మల్‌రెడ్డి రామ్‌రెడ్డి తదితరులు

ఎల్.బి.నగర్, జనవరి 2 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిగా విస్మరిస్తున్నారని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రామ్‌రెడ్డి ఆరోపించారు. టిపిసిసి ఆదక్షుడు ఏనుముల రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు గ్రామంలో అభివృద్ధి చేసిన బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని వందలాది మంది సర్పంచ్‌లు, ఉపసర్పంచులు బిల్లులు రాక ఆత్మబలిదానాలు చేసుకుంటున్నారని ఆందోళన చేపట్టాలని నిర్ణయించడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించడాన్ని నిరసిస్తూ సోమవారం నిరసన వ్యక్తం చేస్తూ సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మను చైతన్యపురి జాతీయ రహదారిపై దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రామ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ సర్పంచ్‌ల ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమని, ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. అంగట్లో ఆటబొమ్మలను కొన్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేను కొనుగోలు చేశారని ప్రశ్నించే వారిని పోలీసులు నిర్బంధిస్తూ నోరు మూయిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతిపై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపాల్‌రెడ్డి, మతీన్‌భాయ్, మంజులరెడ్డి, సంగీత, కిషోర్‌గౌడ్, జపాల్‌రెడ్డి, వినయ్‌పటేల్, శిశిధర్‌రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, తహసీల్దార్ కె.గౌతమ్‌కుమార్ దంపతులు

ఉప్పల్, జనవరి 13 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లోని ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉప్పల్ స్వరూప్‌నగర్‌లోని శ్రీ కరిగిరి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ ధర్మకర్తలు శ్రీమాన్ శ్రీనాద్ కందాడై శ్రీనివాసాచార్యులు, ప్రధానాచార్యులు శ్రీ మాన్ వెంకటేశ్వరాచార్యులు, శ్రీమాన్ శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ఆలయంలో ఉత్సవాలు నిర్వహించారు. ఉదయం 2 గంటల నుంచే స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. స్థానిక కార్పొరేటర్ మందముళ్ళ రజిత పరమేశ్వర్‌రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్, మాజీఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కాంగ్రెస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి, తహసీల్దార్ కె.గౌతమ్‌కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి, బిజెపి నేతలు మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణగౌడ్ పలువురు పార్టీ నేతలు స్వామి వారిని దర్శించుకున్నారు. అదే విధంగా ఉప్పల్ బీరప్పగడ్డలోని శ్రీ తెనే లక్ష్మినరసింహాస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటి నేతలు చెన్‌రెడ్డి రఘుపతి రెడ్డి, గోపు ఆనంద్, శ్రీనివాస్ తదితరుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. చిలుకానగర్‌డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌లు పూజలు నిర్వహించారు. రామంతాపూర్ ఇందిరానగర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయంతో పాటు గోఖలేనగర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రామ్, కక్కిరేణి చేతన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న కార్పొరేటర్ శాంతి శేఖర్

ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ శాంతి శేఖర్

నాచారం, జనవరి 2 ప్రభాతవార్త: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం నాచారం హెచ్ఎంటి నగర్‌లోని వెంకటేశ్వర ఆలయంలో కార్పొరేటర్ శాంతి శేఖర్ ఉత్తర ద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వామివారికి దేప ప్రత్యేక పూజలు

పూజలు నిర్వహిస్తున్న భాస్కర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, జనవరి 2 ప్రభాతవార్త: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని సోమవారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ దేప సురేఖ దంపతులు, యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డిలు శ్రీవెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని అష్టలక్ష్మి దేవాలయం, సౌభాగ్యపురంలోని శ్రీవెంకటేశ్వర దేవాలయంలో స్వామివారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్‌రావు, పెద్దవురా సైదులు, సంతోష్ పాల్గొన్నారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

రామంతాపూర్, జనవరి 2 ప్రభాతవార్త : రామంతాపూర్‌లోని పలు ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఇందిరానగర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయంతో పాటు గోఖలేనగర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో ఆనందోత్సవాలతో పూజలు చేసుకోవాలని సూచించారు. వైకుంఠ